keratam.in www.digital.keratam.in

కెరటం

మంగళవారం, 07 ఫిబ్రవరి 2023 పేజీలు 08

# జిల్లాలో 31 మంది బాలకార్మికులకు విముక్తి

- చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుంది
- ప్రాథమిక హక్కులకు భంగం కలిగించవద్దు
- చిన్నారులతో పనులు చేయిస్తుంటే 100 గాని, 1098కి సమాచారం ఇవ్వండి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో మొత్తం 31 మంది బాలకార్మికులకు విముక్తి కలిగించినట్లుగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తెలియజేసారు. దేశంలో బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలనలో భాగంగా జనవరి మొదటి తారీఖు నుండి 31వ తేది వరకు జిల్లా పరిధిలో ఆపరేషన్ స్మైల్ 9వ విడత నిర్వహించబడింది.

ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పోలీసు, ఏహెచ్టియు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), చైల్డ్ లైన్, లేబర్ విభాగాలు సంయుక్తంగా కలిపి 05 బృందాలుగా జిల్లా పరిధిలో వివిధ పరిశ్రమలు, ఇటుక తయారీ పరిశ్రమ, కంకర క్రషర్స్, షాపింగ్ మాల్స్, వ్యాపార సముదాయాలు, హోటళ్ళలో ఆకస్మిక తనీఖీలు నిర్వహించడం జరి గింది. ఈ తనీఖీల్లో 18 సంవత్సరాల లోపు వయసు వున్న మొత్తం 31 మంది బాల కార్మికులకు పనుల నుండి విముక్తి కలిగించడం జరిగిందని ఒక ప్రకట నలో తెలియజేసారు. ఇందులో 22 మంది బాలురు, 09మంది బాలికలు వున్నారు. విముక్తి కలిగించిన మొత్తం బాలకార్మికుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 11 మంది కాగా, మిగితా 20 మంది దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చిన్నారులుగా పోలీసులు విచారణలో గుర్తించడం జరిగింది. తనీఖీల్లో గుర్తించబడిన చిన్నారులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పర్చి చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అలాగే చిన్నారులతో పనులు చేయించు కుంటున్న వ్యాపారస్థులపై మొత్తం 17 కేసులను నమోదు చేయడం జరిగిందని, చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని, వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించవద్దని, 18 లోపు చిన్నారులతో పనులు చేయించుకోవడం చట్ట రీత్యా నేరమని, ఎవరైనా చిన్నారులతో పనులు చేయించుకుంటున్నట్లుగా సమచారం అందింతే డయల్ 100 గాని, చైల్డ్ లైన్ నంబర్ 1098 నంబర్ సమాచారాన్ని అందించాల్సిందిగా ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు.




# కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ ఆపలేదు

- కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం పక్కా..
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- హత్ సే హత్ జోడో యాత్ర కరపత్రం ఆవిష్కరించిన రంగారావు
- పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నందు ప్రత్యేక పూజలు..
- ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య
- జగన్నాథపురంలో ప్రతి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ

4



# ప్రజలపై అదనపు భారాలు సహించం

- ఏసిడి చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి
- విద్యుత్, పెట్రోల్, అధిక ధరలతో సామాన్యులను దోచుకుంటున్న పాలకులు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

పన్నులు, అదనపు చార్జీలు, అపరాధ రుసుముల పేరుతో ప్రజలపై భారాలు మోపితే సహించబోమని, పేద ప్రజలను లూటీ చేసే చర్యలను పాలకులు మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్య దర్శి ఎస్ కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. అసిడి చార్జీలు ఉపసంహరించు కోవాలని, వ్యవసాయానికి త్రీఫేసుతో కూడిన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలని, దరఖా స్తుదారులందరికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. కార్యాలయం ఎదుట బైటాయించి ఏసీడీ చార్జీలు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారికి అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అదనపు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో టిఎస్ఎస్పిడిసిఎల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులపై భారం మోపుతున్నాయని, ఒక్కో గృహ యజమాని నుంచి రూ. రెండు వేలకు పైగా వసూలు చేసే కుట్రలకు తెరలేపారన్నారు. బడాబాబుల కంపెనీలు, పరిశ్రమలు, వ్యాపార సముదా యాలకు సంబంధించి కోట్లలో విద్యుత్ బకాయిలు ఉన్నప్పటికి వాటిని వసూలు చేసేందుకు ప్రభుత్వం, విద్యుత్ సంస్థ వెనుకడుగు వేస్తున్నాయన్నారు. విద్యుత్, పెట్రోల్, అధిక ధరలతో సామాన్యులను దోచు కుంటూ తమ ఖజానాను నింపుకునేందుకు పాలకులు ప్రయత్నంచడం దారుణమన్నారు. ప్రభుత్వం హామీ మేరకు వ్యవసాయ రంగానికి త్రీఫేసుతో కూడిన విద్యుత్తును రంతరాయంగా సరఫరా చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారందరికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, బాగం మహేశ్వర్రావు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ళ శ్రీనివాస్, గడ్డం రాజయ్య, షాహీన్, దాసరి జ్యోతి, షమీమ్, విజయలక్ష్మి, అబ్బులు, పాషా, కె.రవీందర్, రాంజి, శంకర్, నదీన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల బడ్జెట్

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ గా ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. బడ్జెట్‌పై స్పందించిన ఆయన గత ఏడాది బడ్జెట్ లో ప్రకటించిన ఎనబై వేల ఉద్యోగాల ప్రక్రియ నేటికి ప్రకటనలకే పరిమిత మైందని, నేటికి ఒక్కరికీ కూడా ఉద్యోగం ఇవ్వలేదని ,టీచర్ల ఎంపిక ప్రక్రియ టెట్ కే పరిమితమైం దని, బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని, బడ్జెట్ లో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలకు 12 శాతం నిధులు కేటాయించే అవకాశం ఉన్న ఆవిధంగా నిధులు కేటాయిం చలేదని, విద్యా రంగానికి సరైన నిధులు కేటాయించలేదని, గిరిజన బంధుకు బడ్జెట్ లో కేటాయింపులు లేవని విమర్శించారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ఇంటింటికి తిరిగి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అన్యాయాలను వివరిస్తాం..
- హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌తో ప్రతి గడపకూ కాంగ్రెస్ సంక్షేమాన్ని చాటిచెబుతాం..
- మహిళా కాంగ్రెస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవిశ్రీ ప్రసన్న తోట
- కొత్తగూడెం మున్సిపాలిటీలో 28, 29 వార్డులో హాథ్ సే హాథ్ జోడో అభియాన్
- కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించిన దేవిశ్రీ ప్రసన్న
- హాథ్ సే హాథ్ జోడో అభియాన్ డోర్ పోస్టర్ ఆవిష్కరణ



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇంటింటికి తిరిగి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అన్యాయాలను వివరిస్తా మని, హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌తో ప్రతి గడపకూ కాంగ్రెస్ సంక్షేమాన్ని చాటిచెబుతామని మహిళా కాంగ్రెస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షు రాలు దేవిశ్రీ ప్రసన్న తోట అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ఏఐసిసి, టిపిసిసి రాష్ట్ర సిల్ప్ పిలుపు మేరకు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం మున్సిపాలిటీలో 28, 29 వార్డులో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని మహిళా కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవిశ్రీ ప్రసన్న తోట కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభిం చారు. అనంతరం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ డోర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసన్న ప్రజలు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గడప దాటి గడప గడపకు వస్తున్నా రాహుల్ గాంధీ జి ఇచ్చిన సందేశం నియోజక వర్గం ప్రజలకి తెలియచేసారు. ఇంటి ఇంటికి తిరిగి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల



ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించి, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్దిని తెలియజేశారు. అలాగే రైతుల కోసం రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి తెలిపి, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బోడ దివ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, చంద్రుగొండ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కృష్ణవేణి, కుదరడం పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రాజేశ్వరి, పట్టణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు భవాని సుశీల భార్గవి మంజుల రేణుక యమునా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సొంతింటి పథకానికి రూ.6లక్షలు

# మంజూరు చేయాలి

- కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- దళితబంధు లబ్ధిదారుల సంఖ్య పెంచాలి
- నిరుద్యోగభృతి అంశాన్ని విస్మరించడం సరైందికాదు
- పెండింగ్ ప్రాజెక్టులు, పరిహారంపై మరింత స్పష్టత ఇవ్వాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

స్వంత స్థలం వున్నవారికి ఏంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు మాత్రమే చెల్లిస్తామని ప్రకటించడం సరైందికాదని, రూ.3లక్షలతో ఏంటి నిర్మాణం ఎలా పూర్తవుతుందని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అయన స్పందిస్తూ స్వంతింటి పథకం కోసం రూ.6 లక్షలు చెల్లించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరిస్తామని ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఐతే గతంలోలాగా ఈ హామీని కొన్ని శాఖలకే పరిమితం చేయొద్దని అన్నారు. దళితబంధు పథకం నియోజకవర్గానికి నియోజకవర్గానికి కేవలం 1100మందికి మాత్రమే చెల్లిస్తామని పరిమితిపెట్టడం సరికాదన్నారు. నిరుద్యోగ భృతిని విస్మరించి నిరుద్యోగులను నిరాశ పర్చారని పేర్కొన్నారు. మిడ్డే మీల్స్ కార్మికులకు రూ.3వేల గౌరవ వేతనం చెల్లిస్తామని ప్రకటించడం సిపిఐ, ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని అన్నారు. 80 వేల ఉద్యోగాల ఖాళీలను పూర్తి చేయడం సంతోషమే, కాని నియామక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాద్రి జిల్లాకు సంబంధించి సీతమ్మ సాగర్ భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, పోలవరం బ్యాక్ వాటర్ సమస్య పరిస్కారంకోసం గోదావరికి ఇరువైపులా నిర్మించే కరకట్ట నిధుల కేటాయింపుపై, పెండింగు ప్రాజెక్టుల పూర్తికోసం నిధుల కేటాయింపుపై స్పష్టత లేకుండా పోయిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ బిజెపి యేతర రాష్ట్రాలు, బిజెపి పాలిత రాష్ట్రాలకంటే కంటే ప్రగతిశీల బడ్జెట్అని ఐతె బడ్జెట్లో పేర్కొన్న అంశాలు, హామీలు, నిధుల కేటాయింపు కాగితాలకే పరిమితం చేయకుండా చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.




# తిమోతికు ఘన నివాళులు

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్ పర్యవేక్షణలో ఉద్యోగులు, సూపర్వైజర్లు, నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో తిమోతికు సోమవారం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాంలో టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని నివాళులర్పించారు. తదుపరి వారు మాట్లాడుతూ తిమోతి శనివారం రోజు తెల్లవారు జామున హఠాత్‌గా గుండె పోటు రావడంతో మరణించారని, వారు చాలా సౌమ్యులు, మృదుస్వభావి, మంచితనానికి మారు పేరైన, తిమోతి ఇక లేరంటే నమ్మశక్యంగా లేదని, కళ్ళ ముందు కనిపించకపోయిన భౌతికంగా తమకు దూరమైన జ్ఞాపకాలను గుండే నిండా నింపుకొని మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు ఈ కార్యక్ర మంలో వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి.అనిల్, ఏ.ఉపేందర్, ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, సెంట్రల్ కమిటీ పొదిల శ్రీనివాసరావు, వై.రవి, అల్లి విల్సన్, యు.రమేష్, లట్టి జగన్మోహన్, కె.వి.రెడ్డి, యాకుబుద్దీన్, వేణుగో పాల్, సామ్యూల్ సుధాకర్, జయరాజ్, ఐమన్స్, ఆధార్, పి.ఆర్.సి రెడ్డి, బాబు దిన్, సముద్రాల శ్రీని వాస్, శ్రీమన్నారాయణ, గోపాల్, మేకల గిరిబాబు, దుర్గ ప్రసాద్, ఖాజ పాష, మధు కృష్ణ, సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటే శ్వర్లు, ఎస్.రామచంద్రరావు, టిఆర్ఎస్ రాజు, కోటేశ్వరరావు, సార సమ్మయ్య, చంద్ర శేఖర్, మురళి, మోహన్, శ్రీకాంత్ శర్మ, తుంగ ఎల్లయ్య, ఎస్.కే.రియాజ్, చందు లాల్,బి కృష్ణారావు, కుమార్, కే. లింగయ్య,శ్రీనివాస్, కిరణ్, కరుణాకర్, కనక య్య, అజీజ్, ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

# వరద బాధితుల సమస్యలు పరిష్కరించాలి

## గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వినతి

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

గోదావరి ముప్పు వరద బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం సోమవారం కలెక్టర్‌కి గ్రీవెన్స్ డేలో వినతిపత్రం, అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వరద బాధితులకు, పేదలందరికీ, ఇంటి స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుంచి, కొనసాగుతున్న ఆందోళనలు, పోరాటాలు రోజులు గడుస్తున్నా గోదావరి ముప్పు బాధితుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేసీఆర్ ఇచ్చిన హామీలు ఆచరణకి నోచుకోలేదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్ గోదావరి వరద బాధితుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గోదావరి వరద బాధితుల సమస్యని, కచ్చితంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కెసిఆర్, రాక, సందర్భంగా, హామీ, ఇచ్చారని, హామీని పేదల కోసం అమలు చేయాలని విన్నవించారు. పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, ఎండి. పాషా, ఆర్, లక్ష్మి, పీవైఎల్ జిల్లా నాయకులు రామకృష్ణ, కీర్తి, లక్ష్మీబాయి, జీ నాతక్క, సోడె రామకృష్ణ, గోపమ్మ, ఊకే సుశీల, మమత, లక్ష్మీబాయి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యను పరిష్కరించాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు,పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నాసిరకం పైప్ లైన్‌లు ఏర్పాటు చేయడం వల్లే తరచు లీకేజీలు ఏర్పడుతూ మంచినీటికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. కిన్నెరసాని నీటికి నెల,నెల లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు కానీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.రామవరం లోని ఓవర్ హెడ్ ట్యాంకు పనులు పూర్తయిన చిన్న మైనర్ పనులు మాత్రమే ఉన్నాయని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు.రేగళ్ల ప్రాంతంలో గిరిజన రైతు నుంచి అర ఎకరం భూమిని నీటి ప్రాజెక్ట్ కోసం తీసుకుని భాదితుడికి నష్టపరిహారం చెల్లించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలో మంచినీటి సమ స్యను పరిష్కరించాలని లేనియెడల పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, నిరంజన్ కుమార్, శరత్, పవన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.










## వ్యాయామ ఉపాధ్యాయుల
# అప్ గ్రేడేషన్ చేపట్టాలి

- మంత్రి కేటీఆర్‌కి వినతి పత్రం అందజేత
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో కేటీఆర్‌ను కలిసిన సంఘం నాయకులు
- సమస్య పరిష్కారానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సిఫారసు

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**



వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడేషన్ చేపట్టాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సహకారంతో వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆవర ణలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావుకి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి కె.తారకరామారావు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫోన్ చేసి తుది తీర్పునకు లోబడి లేక ఏ విధంగా అవకాశం ఉంటే ఆ విధంగా ఇప్పుడు జరుగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్‌లోనే వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు కృషి చేయాలని తెలియజేశారు. విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సహకారంతో వచ్చి కలుస్తారని సబితా ఇంద్రారెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి రామనాధారం, సీనియర్ ఉపాధ్యాయులు అనిల్, వెంకట్ నారాయణ, మురళి మొదలు వారు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల సంఘం
# రాష్ట్ర నాయకులు బానోత్ బద్య మృతి

**నివాళులర్పించిన గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య**

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**



ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ బద్యా సోమవారం మమత ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అడవిమద్దులపల్లిలో జన్మించిన బానోత్ బద్యా ప్రజా సమస్యలపై పోరాడుతూ అంచెలం చెలుగా ఎదిగి పేద ప్రజల మన్ననలను పొందిన నాయకుడన్నారు. భారత కమ్యూనిస్ట్ విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్ట్ –లెనినిస్ట్), యుసిసిఆర్ఐ (ఎంఎల్) పార్టీ అనుబంధ సంస్థ అయిన గ్రామీణ పేదల సంఘం తరుపున బాణోత్ బద్యా భూస్వామ్య వర్గాల వారికి వ్యతిరేక పోరాటాలు చేస్తూ, పోడు భూముల సాధనకై ప్రజా సమస్యలు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వ, పోలీస్ నిర్బంధాలు ఎదుర్కొని నిలబడిన దేవులపల్లి వెంకటేశ్వ రావు, తరిమెల నాగిరెడ్డి చూపిన మార్గంలో పయనించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన కమ్యూనిస్టు విప్లవ నాయకులు అని కొనియాడారు. బద్యా మరణం పార్టీకి తీరనిలోటన్నారు. బద్యా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో గ్రా మీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలేబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండా లింగయ్య, జిల్లా కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి, ఖమ్మం జిల్లా కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శి కల్తీ ఎర్రబాబు తదితరులున్నారు.

# కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ ఆపలేదు

- కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం పక్కా..
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- హత్ సే హత్ జోడో యాత్ర కరపత్రం ఆవిష్కరించిన రంగారావు
- పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నందు ప్రత్యేక పూజలు..
- ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య
- జగన్నాథపురంలో ప్రతి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ ఆపలేదని, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం పక్కా అని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం జగన్నాథపురం పెద్దమ్మ తల్లి గుడి నందు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఆదేశానుసారం పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో యాత్ర కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ముందుగా రంగారావు పెద్దమ్మ తల్లి ఆలయంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన మహోత్తర పాదయాత్రకి మద్దతుగా నియోజకవర్గంలో కూడా పాదయాత్ర చేపట్టుటకై ముద్రించిన కరపత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగన్నాథపురంలో ప్రతి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు ఇచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె చేసే అభివృద్ధి కార్యక్రమములు వివరించారు. ఈ సందర్బంంగా కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇంటింటికి తిరిగి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అన్యాయాలను వివరిస్తామని, హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌తో ప్రతి గడపకూ కాంగ్రెస్ సంక్షేమాన్ని చాటిచెబుతామని తెలిపారు. గడప దాటి గడపగడపకు వస్తున్నా రాహుల్ గాంధీ జి ఇచ్చిన సందేశం నియోజకవర్గం ప్రజలకి తెలియచేసారు. ఇంటి ఇంటికి తిరిగి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించి, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్దిని తెలియజేశారు. అలాగే రైతుల కోసం రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి తెలిపి, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, మండల నాయకులు సెవ్య, సోషల్ మీడియా కో - కో కన్వీనర్ షఫీ, నాయకులు దేవా, శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీనివాస్, మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, మొద్దు శ్రీను, కృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.






## మధ్యాహ్న భోజన వర్కర్స్‌కి వేతనాల పెంపు కంటితుడుపే..

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించి ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి, రాష్ట్ర వ్యాపితంగా శాసన సభ్యులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి మధ్యాహ్నాం భోజన వర్కర్స్‌కి రూ.1000 నుంచి రూ.3000 పెంచినందుకు కార్మికుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సోమవారం శేషగిరిభవన్లో జరిగిన మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడారు. వేతనాలు పెరిగినందుకు సంతోషించాలో బాధపడాలో అర్థం కాని పరిస్థితిలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంట తూర్పు చర్యగా వేతనాలు పెంచి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక స్కీము వర్కర్లకు ఇచ్చే విధంగా 12 వేల రూపాయలు ఇచ్చే విధంగా అసెంబ్లీ సమావేశాలు జీవో పాస్ చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కోడి గుడ్డు, వంట గ్యాస్ ప్రభుత్వమే అందించాలని, జీవిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్నాం భోజనం వర్కర్స్ జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, మామిడి చెట్టు పద్మ, బేతన ముడి స్వప్న, కడలి పద్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళితబందుకు రూ.17,700 కోట్లు

- కేటాయించిన ఆర్థికమంత్రి హరీష్ రావుకి ధన్యాదములు
- మాదిగ జే.ఏ.సి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు. జోగారావు



**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర బడ్జెట్‌లో దళితబందుకు రూ.17,700 కోట్లు కేటాయించిన ఆర్థికమంత్రి హరీష్ రావుకి మాదిగ జే.ఏ.సి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు. జోగారావు ధన్యాదములు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగ జే.ఏ.సి. ముఖ్య నాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగారావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దళితుల స్థితి,గతులను మారాలని, ఆర్థికచేయూత నిచ్చే దేశంలో ఎక్కడా లేని పథకం 'దళిత బందు' పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి 10 లక్షల యూనిట్ మంజూరు చేస్తూ.., ఆర్థికంగా, సామాజికంగా, విద్య పరంగా వెనుకబడిన దళితుల జీవితాలలో వెలుగులు నింపాలని ఈ పథకానికి శ్రీకారం చుట్టిన మన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకి ధన్యాదములు తెలిపినారు. శాశనసభలో ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో దళితబందుకు 17,700 కోట్లు కేటాయించిన మంత్రికి మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు. జోగారావు కృతజ్ఞతలు తెలిపి నారు. ఈ దళిత బందును రాష్ట్రంలో పారదర్శకంగా అమలు చేసే విధంగా జిల్లాలలో కలెక్టర్, యస్.సి. కార్పొరేషన్ వారి సమక్షంలో అభ్యర్థులను ఎంపిక చేసే విధానాన్ని(డ్రా) అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ సమావేశంలో సంఘ నాయకులు భీమ్ రాజ్, ఉజ్జీవ్ రావు, నవీన్, వెంకట్, నాని, కిషోర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## హత్ సే హత్ జోడో పోస్టర్ ఆవిష్కరణ

**అమరవీరుల స్తూపం వద్ద ఆవిష్కరించిన టిపిసిసి సభ్యులు జేబీ శౌరి**

**శామ్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్లో గల అమరవీరుల స్తూపం వద్ద జోడో కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా వారు ఇచ్చిన సందేశాన్ని భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి తెలియపరిచే కార్యక్రమమే ఈ హత్ సే హత్ జోడు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నిరంకుశ పాలన, మత విద్వేషాలను రెచ్చగొడు తున్న వారి విధానం, కులాన్ని మరొక కులంతో కలవనీయకుండా చేసే వారి పనులు, దేశాన్ని మొత్తం తెగ నమ్ము తున్న వారి ఆలోచన విధానాన్ని వారి మిత్రపక్షమైన టిఆర్ఎస్ చట్టసభల్లో వారికి అనుకూల విధానాలకు వత్తాసు పలుకుతూ బహిరంగ సభలలో వారిని నిందిం చుతున విధానాలను ప్రతి ఒక్క సామాన్య ప్రజానీకానికి తెలియజే యడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపిన రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, వారితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, హరి సింగ్, సంగు యాలాద్రి ,కపా శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, కొత్త గూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ దావూద్, భట్టు మురళి, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, హెచ్ మధు, పవన్, భట్టు వెంకట్, రాచకొండ సాయి కిరణ్ , షేక్ శాను, దామోదర్, కే రమేష్, బి హరి, కే కిరణ్ కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.